**ముఖ్యమంత్రి కార్యాలయము**

**తెలంగాణ ప్రభుత్వం**

పత్రికా ప్రకటన-1 17, ఫిబ్రవరి, 2015

ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ముంబాయిలో ఉన్న ముఖ్యమంత్రికి ప్రధాని నరేంద్ర మోది ఉదయం ఏడున్నరకు ఫోన్ చేసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ట్విట్టర్‌లో కూడా కేసిఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం పంపారు. గవర్నర్ నరసింహన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా ఉదయాన్నే ఫోన్ చేసి కేసిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మహరాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కూడా ముఖ్యమంత్రికి బొకే ఇచ్చి శుభాకాంక్షలు చెప్పారు. మహరాష్ట్ర గవర్నర్ సిహెచ్.విద్యాసాగర్‌రావు దంపతులు కేక్ తెప్పించి కేసిఆర్‌తో కట్ చేపించారు. ముఖ్యమంత్రి గౌరవార్థం గవర్నర్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి బృందానికి లంచ్ ఏర్పాటు చేశారు. పుట్టినరోజు సందర్భంగా ముఖ్యమంత్రి కేసిఆర్ ముంబాయిలోని ప్రసిద్ధ సిద్ధి వినాయక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టిన రోజు సందర్భంగా ముంబాయిలో కేసిఆర్‌కు మంత్రులు హరీష్‌రావు, జోగురామన్న, పార్లమెంటరీ కార్యదర్శి జలగం వెంకట్రావు, ఎంపీలు కె.కేశవరావు, జితేందర్‌రెడ్డి, వినోద్ కుమార్, పాటిల్, ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు విద్యాసాగర్‌రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి వెణుగోపాలాచారి, నీటి పారుదల శాఖ కార్యదర్శి జోషి, ఇఎస్‌సి మురళీధర్, రాజకీయ కార్యదర్శి సుభాష్‌రెడ్డి తదితరులు స్వయంగా శుభాకాంక్షలు తెలిపారు.

---

సిపిఆర్ఓ టు సిఎం